# ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ

**-పనిప్రదేశంలో దమ్మాల పాపారావు కుటుంబం సేవా కార్యక్రమం**



**ఎటపాక,మే 29, వార్త పత్రిక:** పోలవరం జిల్లా మండలంలోని లక్ష్మీపురం పంచాయతీ పరిధిలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనుల వద్ద అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో కూలీలకు ఉపశమనం కల్పించేలా గురువారం మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. ఉపాధి హామీ శ్రామికుల్లో ఒకరైన దమ్మాల పాపారావు కుటుంబ సభ్యులు తమ సొంత ఖర్చులతో పనిప్రదేశానికి చేరుకుని కూలీలకు చల్లటి మజ్జిగ అందించారు. ఎండ తీవ్రత కారణంగా పనుల్లో పాల్గొంటున్న కూలీలు ఇబ్బందులు పడుతున్న సమయంలో దమ్మాల పాపారావు కుటుంబం చేపట్టిన ఈ సేవా కార్యక్రమం అందరి ప్రశంసలు అందుకుంది. మజ్జిగ పంపిణీతో కూలీలకు కొంత ఉపశమనం లభించిందని శ్రామికులు తెలిపారు. ఈ సందర్భంగా స్థానికులు దమ్మాల పాపారావు కుటుంబ సభ్యుల సేవా భావాన్ని అభినందించారు.

# మేడారంలో తప్పిపోయిన ముగ్గురు చిన్నారులు

**ఎస్సై కమలాకర్ చొరవతో తల్లిదండ్రుల చెంతకు**
**ములుగు జిల్లా ఎస్ఎస్ తాడ్వాయి మండలం మేడారంలో తల్లిదండ్రుల నుంచి తప్పిపోయిన ముగ్గురు చిన్నారులను మేడారం పోలీసులు 30 నిమిషాల్లోనే గుర్తించి క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించారు. ఎస్ఐ కమలాకర్**



**ములుగు జిల్లా (ప్రతినిధి)వార్త పత్రిక** సమ్మక్క సారలమ్మ మేడారం జాతరలో సమయస్ఫూర్తిని స్థానికులు అభినందిస్తున్నారు. స్టేషన్ ఘన్‌పూర్‌కు చెందిన ఒక కుటుంబం మేడారం సమ్మక్క-సారలమ్మ దర్శనానికి వచ్చింది. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండటంతో దీక్షిత, 5, సంశ్రీశ్రీ చేతన్, 7, సంశ్రీశ్రీ వేక్షిత్, 4, సంశ్రీశ్రీ అనే ముగ్గురు చిన్నారులు తల్లిదండ్రుల నుంచి విడిపోయారు. పిల్లలు కనిపించకపోవడంతో తల్లిదండ్రులు ఆందోళనతో మేడారం పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించారు. వెంటనే అప్రమత్తమైన SI కమలాకర్ తన సిబ్బందితో కలిసి జాతర పరిసరాల్లో గాలించారు. మైక్ అనౌన్స్‌మెంట్ ఇప్పిస్తూ, కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించారు. పోలీసుల ముమ్మర గాలింపులో జంపన్న వాగు వద్ద ఏడుస్తూ కనిపించిన ముగ్గురు చిన్నారులను గుర్తించారు. చాక్లెట్లు ఇచ్చి భయం పోగొట్టి, స్టేషన్‌కు తీసుకొచ్చారు. అప్పటికే స్టేషన్‌లో ఉన్న తల్లిదండ్రులకు SI<కమలాకర్ స్వయంగా పిల్లలను అప్పగించారు. పిల్లలు క్షేమంగా దొరకడంతో తల్లిదండ్రులు భావోద్వేగానికి గురయ్యారు. సకాలంలో స్పందించి చిన్నారులను కాపాడిన SI కమలాకర్, పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## తాడ్వాయి మండల ప్రాథమిక రైతు సహకార ( సింగిల్ విండో - PACS ) చైర్మన్ గా అయె అవకాశం పలువురు ఆశవహులు



**ములుగు జిల్లా (ప్రతినిధి)వార్త పత్రిక** తాడ్వాయి మండలంలోచర్ప వీరమోహన్ రావు యూనివర్సిటీలో ఎం ఫార్మసీ చేసి రైతుగా కాంగ్రెస్ పార్టీలో గట్టిగ పని చేస్తున్నారు గొంది వాణిశ్రీ (Ex ఎంపీపీ మాజీ ఎమ్మెల్యే చర్ప భోజరావు కూతురు – మహిళా కోట, సిద్ది రెడ్డి యానాలా జాలపు అనంత రెడ్డి రెడ్డి కోటలో,బత్తిని రాజు మాజీ టీడీపీ కోటలో, బీసీ కోటాలో ఇప్ప నాగేశ్వర్రావు యశడపు మల్లయ్య ఇర్సవడ్ల నారాయణ పులి రవిలు పోటీ పడుతున్నారు మంకిడి నర్సింహా స్వామి ఎస్టీ కోటలో, పుర్రి సమ్మయ్య ఎస్సి కోటలో ఆశిస్తున్నారు

## షాద్‌నగర్‌లో బీసీ ఎస్టీ ఎస్సీ జేఏసీ భారీ బహిరంగ సభలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర బిసి కార్యదర్శి బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు జి విజయ్ కుమార్

**రెడ్ల రాజ్యాన్ని కూల్చి బిసి రాజ్యాన్ని నిర్మిస్తాం**




**వార్త పత్రిక షాద్ నగర్ మే29:** షాద్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ మద్దతుతో,బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ బహిరంగ సభ అత్యంత విజయవంతమైంది. ఈ సభకు నియోజకవర్గం నలుమూలల నుండి బహుజన శ్రేణులు, ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు.?ఈ సందర్భంగా సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన విశారదన్ మహరాజ్గారు మాట్లాడుతూ, పాలకుల ప్రజావ్యతిరేక విధానాలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ విషయంలో స్థానిక ప్రజల ఆవేదనను, వారి వినతులను ప్రభుత్వం పూర్తిగా బేఖాతరు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని పణంగా పెడితే చూస్తూ ఊరుకోబోమని, ప్రభుత్వం దిగివచ్చే వరకు పోరాటం ఆపేది లేదని స్పష్టం చేశారు.రాష్ట్రంలో శతాబ్దాలుగా సాగుతున్న రెడ్ల దోపిడీ, అణచివేత రాజ్యాన్ని కూల్చివేసి, సామాజిక న్యాయమే పునాదిగా శ్రమజీవుల హక్కులను కాపాడే బహుజన రాజ్యాన్ని నిర్మించడమే మన తక్షణ లక్ష్యం కావాలి.

# మణుగూరు ఏరియా కు నూతన కార్మికులు రాక


**ఉపరితల ఖాళీలు భర్తీ చేస్తూ సర్క్యులర్ విడుదల చేసిన యాజమాన్యం హర్షం వ్యక్తం చేసిన ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి**



**వార్తాపత్రిక: భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి):** మణుగూరు సింగరేణి ఏరియా లో గనులు డిపార్ట్ మెంట్ లలో ఖాళీలుగా ఉన్న జనరల్ అసిస్టెంట్ పోస్ట్ లను రిక్వెస్ట్ ప్రాతిపదికన భర్తీ చేస్తూ శుక్రవారం నాడు కార్పొరేట్ యాజమాన్యం ఉత్వర్వులు విడుదల చేయడం పట్ల మణుగూరు ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేశారు.. మణుగూరు ఏరియా లో గనులు డిపార్ట్ మెంట్ ల పై సరిపడా మ్యాన్ పవర్ లేకపోవడం వల్ల నిర్దేశించిన ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాల పై ప్రభావం పడుతుండటం తో పాటు పని భారం అధికం అవుతుందనే అంశాన్ని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం పలు మార్లు సంబంధిత అధికారులకు విజ్ఞాపన చేయడం జరిగిందని తెలిపారు.. ఏరియా లో ఉన్న జనరల్ అసిస్టెంట్ ఖాళీలను భర్తీ చేసేందుకు యాజమాన్యం గడచిన నెలలో ఆసక్తి గల జనరల్ అసిస్టెంట్ ల నుంచి సింగరేణి వ్యాప్తంగా దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని అందులో సీనియారిటీ నీ ప్రామాణికంగా తీసుకొని వివిధ ఏరియాలలో పని చేసే 110 మంది అండర్ గ్రౌండ్ జనరల్ అసిస్టెంట్ లకు ఉపరితల విభాగంలో మణుగూరు ఏరియా కు అవకాశం కల్పిస్తూ యాజమాన్యం ఉత్తర్వులు విడుదల చేయడం సంతోషకరమైన అంశం అని ఆయన తెలిపారు... మే నెలలో యాజమాన్యం తీసుకున్న నిర్ణయం వల్ల కార్మిక పిల్లల ఉజ్వల భవిష్యత్తు కు ఎంతో మేలు జరుగుతుందని ఆయన తెలిపారు.. భూపాల పల్లి ఏరియా నుంచి సుమారు 34 జనరల్ అసిస్టెంట్ లు, రామగుండం 01 నుంచి 20 మంది, రామగుండం 02 నుంచి ఇద్దరు కార్మికులు, కొత్తగూడెం ఏరియా నుంచి ఇద్దరు కార్మికులు, మందమర్రి ఏరియా నుంచి 11 మంది కార్మికులు, శ్రీ రాం పూర్ ఏరియా నుంచి 22 మంది కార్మికులు అడ్రియాల ప్రాజెక్ట్ నుంచి ఇద్దరు కార్మికులకు అవకాశం దక్కగా మణుగూరు ఏరియా లో పని చేసే అండర్ గ్రౌండ్ జనరల్ అసిస్టెంట్ లకు సుమారు 10 మంది కార్మికుల వరకు అవకాశం దక్కినట్టు ఉత్తర్వులు విడుదల చేయడం జరిగిందని ఆయన తెలిపారు..యాజమాన్యం తీసుకున్న నిర్ణయం తో మణుగూరు ఏరియా ప్రగతి కి ఎంతగానో దోహద పడుతుందని ఆయన తెలిపారు.. జూన్ 16 వ తేదీ వరకు మణుగూరు ఏరియా లో రిపోర్ట్ చేయాలని యాజమాన్యం సూచించిందని ఆయన తెలిపారు.. మణుగూరు ఏరియా లో మ్యాన్ పవర్ కొరత ను దృష్టిలో ఉంచుకొని కార్పొరేట్ స్థాయి అధికారులతో మాట్లాడి నివేదికలు తయారు చేసి యువ కార్మికుల ఉజ్వల భవిష్యత్తు కోసం బంగారు బాటలు వేసిన మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామ చందర్ కు తోడ్పాటు అందించిన ఏరియా అధికారులకు మణుగూరు ఏరియా టి బి జి కె యస్ తరుపున హృదయ పూర్వక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.. కొత్తగా మణుగూరు ఏరియా కు వచ్చే ప్రతి కార్మికుడికి మణుగూరు ఏరియా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అండగా నిలుస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలియచేశారు

# బాదేపల్లిలో పాత బజార్ హరిజనవాడ ప్రాథమిక పాఠశాల భవనానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి

**80 లక్షల నిధులతో అరబిందో ఫార్మా CSR ఆధ్వర్యంలో హరిజనవాడ పాఠశాల నిర్మాణం**
**ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు**
**పేద విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడమే లక్ష్యం**
**విద్యాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి**



**తేది: 29.05.2026,జడ్చర్ల నియోజకవర్గం.** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని పాత బజార్ బాదేపల్లిలో CSR ఫౌండేషన్ (అరబిందో ఫార్మా) వారి సౌజన్యంతో నిర్మించనున్న హరిజనవాడ ప్రాథమిక పాఠశాల భవనానికి నేడు జిల్లా కలెక్టర్ శ్రీమతి కుష్బూ గుప్తా గారితో పాటు అరబిందో ఫార్మా ప్రతినిధులతో కలిసి జడ్చర్ల శాసనసభ్యులు శ్రీ జనంపల్లి అనిరుద్ రెడ్డి గారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి గారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు జూ= సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేస్తున్నాయని అన్నారు. హరిజనవాడలో నిర్మించనున్న ఈ నూతన పాఠశాల భవనం విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, అరబిందో ఫార్మా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పంట పొలాల్లో మంటలు పెట్టొద్దు.. భూసారాన్ని రక్షించుకుందాం!

**-వ్యర్థాలను తగులబెడితే రూ.5,000 నుండి రూ.25,000 వరకు జరిమానా**
**-జీవో ఎంఎస్ నెంబర్ 27 ప్రకారం కఠిన చర్యలు**
**టేకులపల్లి మండల వ్యవసాయ అధికారి హెచ్చరిక**



**వార్తాపత్రిక:టేకులపల్లి,మే 29(బోడ.శ్రీకాంత్):** రైతు సోదరులెవరూ పంట కోతల అనంతరం పొలాల్లో వ్యవసాయ వ్యర్థాలను కాల్చవద్దని,అలా చేస్తే భూసారం దెబ్బతినడమే కాకుండా చట్టపరంగా కఠిన శిక్షలు తప్పవని టేకులపల్లి మండల వ్యవసాయ అధికారి హెచ్చరించారు. శుక్రవారం టేకులపల్లి గ్రామంలో మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు నిర్వహించిన ప్రత్యేక అవగాహన సదస్సులో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు వ్యర్థాలను కాల్చడం వల్ల జరిగే నష్టాలను మరియు ప్రభుత్వ నిబంధనలను రైతులకు వివరించారు. పంట వ్యర్థాలను కాల్చడం వల్ల కార్బన్ డయాక్సైడ్,నైట్రస్ ఆక్సైడ్,మీథేన్,క్లోరో ఫ్లోరో కార్బన్ వంటి విషవాయువులు విడుదలవుతాయి. ఇవి వాతావరణంలో దశాబ్దాల పాటు ఉండిపోవడమే కాకుండా,ఓజోన్ పొరను నాశనం చేస్తాయి. తద్వారా అల్ట్రా వైలెట్ కిరణాల ప్రభావం పెరిగి మనుషులకు,జంతుజాలానికి తీవ్ర ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయి. గ్లోబల్ వార్మింగ్ కారణంగా వాతావరణం పూర్తిగా మారిపోయే ప్రమాదం ఉంది. పొలాల్లో మంటలు పెట్టడం వల్ల నేలలో ఉండే మేలు చేసే సూక్ష్మజీవుల సంపద నశించిపోతుంది. సేంద్రియ కర్బనం తగ్గిపోవడంతో పాటు,భూమి నీటిని నిల్వ ఉంచుకునే సామర్థ్యాన్ని కోల్పోతుంది. దీనివల్ల పంట దిగుబడులు గణనీయంగా తగ్గిపోతాయి. వ్యర్థాలను తగులబెట్టడానికి బదులుగా,వాటిని రోటవేటర్ల సహాయంతో భూమిలోనే కలియదున్నాలని అధికారులు సూచించారు. అలా చేయడం వల్ల నేలకు నత్రజని,భాస్వరం,పొటాష్,క్యాల్షియం,మెగ్నీషియం,సల్ఫర్ వంటి సూక్ష్మ పోషకాలు సహజంగా లభించి,భూసారం పెరిగి పంటలకు మంచి దిగుబడి వస్తుందని తెలిపారు. రసాయనిక ఎరువులు,పురుగుమందుల మితిమీరిన వాడకం వల్ల భూగర్భ జలాలు సైతం కలుషితమవుతున్నాయని,రైతులు సేంద్రియ పద్ధతుల వైపు మొగ్గు చూపాలని కోరారు. ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణ కోసం జీవో ఎంఎస్ నెంబర్ 27 ద్వారా కొత్త చట్టాన్ని తీసుకువచ్చిందని అధికారులు తెలిపారు. ఈ చట్టం ప్రకారం పంట వ్యర్థాలను తగులబెట్టే రైతులకు కనీసం రూ. 5,000 నుండి గరిష్టంగా రూ. 25,000 వరకు జరిమానా విధించబడుతుంది. తీవ్రతను బట్టి కారాగార (జైలు) శిక్ష కూడా విధించే అవకాశం ఉందని హెచ్చరించారు.

కావున,గ్రామ సర్పంచులు,పంచాయతీ సెక్రటరీలు,వ్యవసాయ అధికారులు మరియు రైతులు అందరూ సమన్వయంతో వ్యవహరించి ఈ కాలుష్యాన్ని అరికట్టాలని పిలుపునిచ్చారు. ఈ అవగాహన కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు(ఏఈఓస్)శ్రావణి,విశాల, దాసుతండ సర్పంచ్ చందర్ సింగ్ మరియు మండల పరిధిలోని రైతు సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భాజపా పార్టీ ఆధ్వర్యంలో కార్యకర్తలకు దిశా నిర్దేశం

**కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు**



**వార్తా పత్రిక , రాజేంద్రనగర్, మే 29,** భాజపా రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం జరిగిందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి, భాజపా రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు, భాజపా జాతీయ నాయకులు మురళీధర్ రావు, భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ పార్టీ చరిత్ర వికాసం అంశంపై ప్రత్యేక సమావేశంలో భాజపా జాతీయ నాయకులు మురళీధర్ రావు పాల్గొని పార్టీ సిద్ధాంతాలు కార్యకర్తల పాత్ర భవిష్యత్ కార్యాచరణ పై మార్గ నిర్దేశం చేశారు. భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు అందరూ పార్టీని సంస్థగతంగా బూత్ స్థాయి నుంచి అన్ని విధాలుగా బలోపేతం చేస్తూ కలిసికట్టుగా ముందుకు నడవాలని కార్యకర్తలనుదేశించి ముఖ్య అతిధులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో భాజపా కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ద

# డాక్టర్ రవి ఆధ్వర్యంలో ఘనంగా పదవీ విరమణ

**హెల్త్ ఆఫీసర్ సింగారం కమల**




**వార్త ప్రతిక :-మరిపెడ :**మహబూబాబాద్ జిల్లా మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో (పీహెచ్ ) కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ( సి హెచ్ ఓ ) గా విధులు నిర్వహిస్తున్న సింగారం కమల సుదీర్ఘకాలం పాటు ప్రభుత్వ సర్వీస్ పూర్తి చేసుకొని ఈరోజు ఘనంగా పదవీ విరమణ చేశారు. డాక్టర్ రవి ఆధ్వర్యంలో జరిగిన ఈ వీడ్కోలు కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు, సిబ్బంది మరియు ఆమె కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కమల ని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ. సింగారం కమల 1989 లో ఏఎన్ఎమ్‌గా ఆరోగ్య శాఖలో తన ప్రయాణాన్ని ప్రారంభించి, ఎంతో అంకితభావంతో సేవలందించారని కొనియాడారు. విధి నిర్వహణలో ఆమె చూపిన ప్రతిభకు గానూ హెల్త్ సూపర్‌వైజర్, పబ్లిక్ హెల్త్ నర్సింగ్‌గా పదోన్నతులు పొందారని తెలిపారు. గత సంవత్సరం ఆగస్టు నెలలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ( సి హెచ్ ఓ ) గా ప్రమోషన్ పొంది, మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బదిలీపై వచ్చి, నాటి నుండి నేటి వరకు ప్రజలకు మెరుగైన సేవలందించారని గుర్తుచేశారు. 37 సంవత్సరాల సుదీర్ఘ సర్వీస్‌లో గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం ఆమె చేసిన కృషి ఎంతో అభినందనీయమని వైద్యాధికారులు కొనియాడారు.ఈ వీడ్కోలు మహోత్సవంలో వైద్యాధికారులు డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ పూజిత, డాక్టర్ సౌజన్య, డాక్టర్ వెంకన్న, నర్సింగ్ సూపరింటెండెంట్ విజయలక్ష్మి, పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ మంగమ్మ, హెల్త్ సూపర్‌వైజర్లు ఆచార్యులు, మాధవి, పల్లె దవాఖానా సిబ్బంది, ఏఎన్ఎమ్‌లు.ఆశా కార్యకర్తలు మరియు కమల కుటుంబ సభ్యులు పాల్గొని ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# శివరాంపల్లిలో తీవ్ర నీటి ఎద్దడి: అడుగంటిన భూగర్భజలాలు.. అక్రమ బోర్ల దందా!




**వార్తా పత్రిక ?శివరాంపల్లి, మే 29:**రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని శివరాంపల్లి డివిజన్‌లో తాగునీటి సమస్య రోజురోజుకూ జటిలమవుతోంది. ఒకపక్క భూగర్భజలాలు అడుగంటిపోవడం, మరోపక్క మిషన్ భగీరథ/మంచినీటి సరఫరా సక్రమంగా లేకపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో ప్రజలు ప్రైవేటు ట్యాంకర్లను ఆశ్రయించి జేబులు గుల్ల చేసుకుంటున్నారు.ఎండిపోయిన బోర్లు.. తప్పని ట్యాంకర్ల తిప్పలు శివరాంపల్లి పరిధిలోని ప్రశాంత్ కాలనీ, వీకర్ సెక్షన్ కాలనీ, ఫ్రెండ్స్ కాలనీల్లో భూగర్భజలాలు పూర్తిగా అడుగంటాయి. నిలువునా ఎండిపోయిన బోర్ బావులే ఇందుకు నిదర్శనం. ప్రశాంత్ కాలనీకి చెందిన ప్రభాకర్ అనే గృహయజమాని మాట్లాడుతూ... తమ ఇంట్లోని బోరుబావిలో చుక్క నీరు లేకపోవడంతో పాటు, ప్రభుత్వ తాగునీటి సరఫరా కూడా పూర్తి స్థాయిలో రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తప్పనిసరి పరిస్థితుల్లో ప్రతిసారీ వేల రూపాయలు వెచ్చించి ప్రైవేట్ నీటి ట్యాంకర్లను కొనుగోలు చేస్తూ అవసరాలు తీర్చుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. కాలనీలోని మెజారిటీ కుటుంబాల పరిస్థితి ఇలాగే ఉందంటూ స్థానికులు వాపోతున్నారు.

నెలలు గడుస్తున్నా పట్టించుకోని లీకేజీలు!

ఒకవైపు నీటి చుక్క కోసం జనం అలమటిస్తుంటే, మరోవైపు పైప్‌లైన్ లీకేజీల ద్వారా విలువైన మంచినీరు వృథాగా రోడ్లపాలవుతోంది. ప్రశాంత్ కాలనీలో ప్రధాన మంచినీటి పైపులైన్ లీకేజి ఏర్పడి నెలలు గడుస్తున్నా, సంబంధిత జలమండలి (జీఘీవతీ దీశ్శీతీ‌ం) అధికారులు కన్నెత్తి చూడటం లేదని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఫిర్యాదులు చేసినా "పట్టించుకునే దిక్కే లేదు" అంటూ స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

అక్రమ బోర్ల దందా.. యథేచ్ఛగా నీటి విక్రయాలు

కాలనీల్లో సామాన్యుల బోర్లు ఎండిపోతుంటే, శివరాంపల్లిలోని కొందరు అక్రమార్కులు మాత్రం వాణిజ్య ప్రయోజనాల కోసం భారీ బోర్లు వేసి భూగర్భజలాలను తోడేస్తున్నారు. అధికారుల ముక్కుముందే అక్రమంగా బోరు నీళ్లను ప్రైవేట్ ట్యాంకర్ల ద్వారా ఇతర ప్రాంతాలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ విచ్చలవిడి కమర్షియల్ బోర్ల వల్లే చుట్టుపక్కల కాలనీల్లో నివాసముండే ప్రజల బోర్ బావులు ఎండిపోతున్నాయని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

స్థానికుల డిమాండ్:"ప్రశాంత్ కాలనీ, ఫ్రెండ్స్ కాలనీల్లో తాగునీటి సరఫరాను పునరుద్ధరించాలి. వెంటనే పైప్‌లైన్ లీకేజీని అరికట్టడంతో పాటు, శివరాంపల్లిలో యథేచ్ఛగా సాగుతున్న అక్రమ బోర్ల దందాపై ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి."

# కామ్రేడ్ భాస్కర్ రెడ్డి కుటుంబానికి అండగా సమ్మిగౌడ్ ఫౌండేషన్

**తక్షణ సాయంగా క్వింటాల్ బియ్యాన్ని పంపించిన సమ్మి గౌడ్ చిలువేరు**
**ప్రజల కోసం పోరాడిన నాయకుడి కుటుంబానికి తోడుగా నిలిచిన వ్యక్తి సమ్మిగౌడ్.సామల నర్సయ్య**
**పార్టీలకు అతీతంగా సమ్మి గౌడ్ సేవలు అభినందనీయం**
**బండ్లపల్లి వెంకటేశ్వర్లు సిపిఐఎం నాయకులు**




**వార్త ప్రతిక :-కేసముద్రం :**మహబూబాబాద్ జిల్లా కేసముద్రం సిపిఐఎం న్యూ డెమోక్రసీ నాయకుడు,భారత కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి, మహబూబాబాద్ జిల్లా కమిటీ సభ్యుడు కామ్రేడ్ కన్మంత రెడ్డి భాస్కర్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా తన స్వగ్రామం ఈదుల పూసపల్లి లో అంత్యక్రియలు నిర్వహించారు ప్రజా సమస్యల పరిష్కారంలో, కార్మికుల హక్కుల సాధనలో నిరంతరం పోరాడిన భాస్కర్ రెడ్డి మరణం పార్టీకి, ప్రజా సంఘాలకు తీరని లోటని నాయకులు పేర్కొన్నారు. భాస్కర్ రెడ్డి కుటుంబ పరిస్థితిని పార్టీ జిల్లా నాయకుడు సమ్మిగౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య దృష్టికి తీసుకెళ్లారు. ఆ సమయంలో సమ్మి గౌడ్ అందు బాటులో లేకపోయినా, విషయం తెలుసుకున్న వెంటనే స్పందించి సమ్మిగౌడ్ ఫౌండేషన్ తరపున భాస్కర్ రెడ్డి కుటుంబానికి తక్షణ సహాయం కింద ఒక క్వింటాల్ బియ్యాన్ని పంపించి మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా సిపిఐఎం నాయకులు మాట్లాడుతూ, పార్టీలకు అతీతంగా ప్రజల కష్టసుఖాల్లో స్పందిస్తూ సహాయం చేయడం సమ్మిగౌడ్ ఫౌండేషన్ ప్రత్యేకత ఆపదలో ఉన్న కుటుంబాలకు వెంటనే అండగా నిలవడం నిజమైన మానవత్వానికి నిదర్శనం.సమ్మి గౌడ్ చేస్తున్న సేవలు సమాజా నికి ఆదర్శంగా నిలుస్తున్నాయి అని కొనియాడారు .ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకుడు కామ్రేడ్ బండపల్లి వెంకటేశ్వర్లు, డివిజన్ నాయకుడు కామ్రేడ్ షేక్ మౌలానా తదితరులు పాల్గొన్నారు.

# అటెండర్ గా అంకితభావంతో పనిచేసిన బల్లెం ధర్మయ్య సేవలు మరవలేనివి

**అదనపు కలెక్టర్, జెడ్పి సీఈవో డీ పురుషోత్తం**



**వార్త ప్రతిక :-మరిపెడ** ప్రభుత్వ కార్యాలయంలో అటెండర్ గా అంకితభావంతో పనిచేసిన బల్లెం ధర్మయ్య సేవలు మరవలేనివి అని జెడ్పి సీఈవో, జిల్లా అదనపు కలెక్టర్ డీ పురుషోత్తం అన్నారు. శుక్రవారం మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక భార్గవి ఫంక్షన్ హాల్ లో ఎంపీడీవో కార్యాలయ సీనియర్ అటెండర్ బల్లెం ధర్మయ్య పదవి విరమణ, అభినందన సభ జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన పురుషోత్తం మాట్లాడుతూ జిల్లాలోని అతిపెద్ద మండలం అయిన మరిపెడలో ఎంపీడీవో కార్యాలయంలో ఎంతో ఓపికతో 38 సంవత్సరాలు తన జీవితాన్ని ప్రభుత్వ కార్యాలయంలో సేవలందించినందుకు ఆయనకు వారి కుటుంబ సభ్యులకు ఆయన అభినందనలు తెలిపారు. అనేక స్థానిక సంస్థలు జనరల్ ఎన్నికలు జరిగినప్పుడు ధర్మయ్య సేవలు ఎంతో ఉపయోగపడేవని అధికారులు గుర్తుచేసుకున్నారు. ఆఫీస్ అటెండర్ గా ఉంటూ ఎంతోమంది అధికారులకు మార్గదర్శకంగా నిలిచారని వచ్చిన వారందరినీ ఎలా పనిచేయాలని తన అనుభవం ద్వారా నేర్పించేవారని పేర్కొన్నారు. అలాంటివారు నేడు పదవి విరమణ పొందడం బాధాకరమైనప్పటికీ, విధి నిర్వహణలో ఆయన కర్తవ్యం ముగిసింది కాబట్టి ఖచ్చితంగా ఆయనకు వీడ్కోలు చెప్పక తప్పదన్నారు. ధర్మయ్యా లాంటి వారిని సేవలను స్ఫూర్తిగా తీసుకొని నేడు పనిచేస్తున్న అటెండర్లు ఆదర్శంగా సేవలందించాలని ఆఫీసు కార్యాలయం సిబ్బంది పనిచేయాలని సూచించారు.ధర్మయ్య ఆయుర్ ఆరోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. అనంతరం ధర్మయ్య భార్య భర్తల ఇద్దరికి ప్రశంసల పత్రం అందించి శాలువలతో ఘనంగా సత్కరించి వారికి అభినందించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి వేణుగోపాల్ రెడ్డి, ఎంపీ ఓ సోమ్లా నాయక్, ఎంఈఓ జి అనిత దేవి, ఎంపీడీవో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ఇమామ్ సాబ్, జూనియర్ అసిస్టెంట్ రమేష్ బాబు, సూపర్డెంట్ యాకూబ్, నూతన, పాత, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు

# రైతులు ఆకర్షణీయ ప్రకటనలకు మోసపోకుండా ఉండాలి

**గుర్తింపు పొందిన డీలర్ల వద్దనే ఎరువులు విత్తనాలు కొనాలి**
**మండల వ్యవసాయ అధికారి శ్వేత**



**వార్తా పత్రిక , రాజేంద్రనగర్ మే 29,** ఆకర్షణీయమైన మోసపూరిత ప్రకటనలకు రైతులు మోసపోవద్దని, గుర్తింపు పొందిన డీలర్ల వద్దని ఎరువులు మందులు కొనాలని వ్యవసాయ మండల అధికారి శ్వేత తెలిపారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల పరిధిలో కావేలిగూడ, రాళ్లగూడలో ఎరువుల దుకాణాలను లైసెన్సులను రిజిస్టర్ లో ఉన్న ఎరువుల నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి శ్వేత మాట్లాడుతూ మరికొద్ది రోజుల్లో ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావొస్తున్నందున రైతులు విత్తనాలు , ఎరువులు, పురుగుమందులు కొనుగోలు చేసే క్రమంలో కంపెనీలు చేసే ప్రకటనలకు మోసపోకుండా ఉండాలని అధికారులు సూచించారు.గుర్తింపు పొందిన డీలర్ల వద్ద కొనుగోలు చేయాలని, రసీదులను తీసుకోవాలని, పంటకాలం పూర్తయ్యే వరకు వాటిని భద్రపరచుకోవాలన్నారు . లూజుగా ఉన్న సంచులను, పగిలిన ప్యాకెట్లను , తెరిచిన డబ్బాలను, గడవుదాటిన వాటిని కొనుగోలు చేయొద్దని సూచించారు. రైతులు గుర్తింపు సంఖ్య లేదా ఆధార్ నంబర్ తో మొబైల్ యాప్ నుంచి ఎరువులను కొనుగోలు చేయాలని కోరారు.అలాగే పంట కోత అనంతరం పొలంలో మిగిలి ఉన్న పంట అవశేషాలను కాల్చడం వల్ల నేల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటుందని , సేంద్రీయ పదార్థం నశించి నేల సారం కోల్పోతుందన్నారు. ప్రయోజనకరమైన సూక్ష్మ జీవులు నశిస్తాయని, తేమ నిలుపుదల తగ్గి నీటి అవసరాలు పెరుగుతాయని చెప్పారు.దీనిపై రైతులకు అవగాహన కల్పించడం జరిగిందని, ఇకపై ఏ రైతు కూడా వ్యర్థాలను కాల్చవద్దని మరోసారి సూచించారు. దీనికి ప్రత్యామ్నాయంగా మల్చింగ్, కంపోస్టింగ్ పద్ధతులను పాటించాలని సూచించారు. దీర్ఘకాలిక దిగుబడులు సాధించేందుకు వ్యర్థాలను కాల్చడం మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తాపీ మేస్త్రి ఆత్మ గౌరవ సభను విజయవంతం చేయాలి

**తాపీ మేస్త్రీలను విస్మరిస్తే భవనం ఎలా నిర్మాణం అవుతుంది**
**తాపీ మేస్త్రీలను అవహేళన చేస్తూ ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారు**
**శంషాబాద్ మండలం తాపీ మేస్త్రీల ఆందోళన**






**వార్తా పత్రిక , రాజేంద్రనగర్, మే 29,** తాపీ మేస్త్రీలను అణగదొక్కాలని చూస్తున్నారని ఇది ఎంత మాత్రం సమంజసం కాదని శంషాబాద్ మండలం తాపీ మేస్త్రీల సంఘం నాయకులు ధ్వజమెత్తారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ పురపాలక పరిధిలో శుక్రవారం భవన నిర్మాణం తాపీ మేస్త్రీల సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తాపీ మేస్త్రీల సంఘం నాయకులు మాట్లాడుతూ జూన్ 8న సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తాపీ మేస్త్రీల ఆత్మగౌరవసభను విజయవంతం చేయాలని వారు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవన నిర్మాణం కావాలంటే తాపీ మేస్త్రిలే ప్రధాన వ్యక్తులని మే 16న సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ పనులు బంద్ పెట్టి తాపీ మేస్త్రి హటావో సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ బచావో తాపీ మేస్త్రి మధ్యవర్తుల దళారుల అనే నినాదంతో సమ్మెను కొనసాగిస్తున్నారని తోటి కార్మికులను అవమానపరిచే విధంగా తాపీ మేస్త్రీల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వారి రేట్ పెంచుకోవడం ప్రభుత్వ నుండి వచ్చే సంక్షేమ పథకాల కోసం సమ్మె జరిగితే ఎవరికీ ఇబ్బంది లేదని కానీ తాపీ కార్మికుని కించపరుస్తూ గుండు దారం పట్టుకొని వచ్చి మా మీద పెత్తనం చేస్తున్నారని సోషల్ మీడియాలో ప్రచారం చేయడం ఇది దారుణం అన్నారు. గృహ నిర్మాణదారుడు కేవలం సెంట్రింగ్ పని స్లాబ్ వేసే వరకు పని చేసే వ్యక్తిని ఇంటి యజమాని ఎట్లా ఎంపిక చేసుకుంటాడు చేసుకుంటే తాపీ మేస్త్రి కి ఎలాంటి ఇబ్బంది లేదు కానీ గుమ్మడికాయ దొంగ అంటే భుజాలు తరుముకున్నట్టుంది యజమాని పని ఇవ్వకపోతే తాపీ మేస్త్రి తప్పు అవుతదా అని అన్నారు. తాపీ మేస్త్రి సెంట్రింగ్ మేస్త్రి పని విడదీయరాని బంధం లాంటిది రెండు రంగాలకు అవినాభావ సంబంధం ఉంది అనేది గుర్తు చేసుకోవాలన్నారు. సెంట్రింగ్ కాంట్రాక్ట్ సమ్మె రేట్ల కోసమే అయితే తాపీ మేస్త్రి సంఘాలను సంప్రదించినారా లేదా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘాలను సంప్రదించారా? అని అన్నారు. ఓవైపు కార్మిక వర్గ పోరాటాలు ప్రపంచ కార్మికులారా ఏకంకండి అని నినాదం ఇస్తే మీరు మాత్రం కార్మికులను విడదీయాలని చూస్తున్నారని ఇది పెట్టుబడిదారీ దురహంకారం అన్నారు.సమ్మె నిర్వహించాలంటే ముందుగా సంబంధిత కమిటీలకు, తాపి మేస్త్రీలకు నోటీసులు ఇవ్వాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. అయితే అలాంటి సమాచారమేమీ ఇవ్వకుండా, కొంతమంది స్వయంగా నిర్ణయాలు తీసుకుని సమ్మెకు వెళ్లడం సరైన విధానం కాదన్నారు.ఈ సమ్మె నిజంగా కార్మికుల కూలీ రేట్ల కోసం జరుగుతుందా? లేక ప్రభుత్వ పథకాల కోసం జరుగుతుందా? అనే సందేహాలను వారు వ్యక్తం చేశారు.మేము కార్మికులకు పని కల్పిస్తే దళారులమా ? కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తే మమ్మల్ని తప్పుగా చూపడం ఎందుకు?" అని తాపీ మేస్త్రీలు ప్రశ్నించారు. భవన నిర్మాణ రంగంలో పదిరకాల కార్మికులు ఉన్నప్పటికీ, అందులో ప్రధాన పాత్ర కాపీ మేస్త్రిదేనని వారు పేర్కొన్నారు. తాపీ పని పూర్తయితేనే భవన నిర్మాణానికి పునాది పడుతుందని గుర్తు చేశారు. తాపీ మేస్త్రీల పాత్రను తగ్గించి మాట్లాడడం అన్యాయమని అన్నారు. "ఒక భవనం అందంగా, బలంగా నిర్మాణం కావాలంటే ప్రతి కార్మికుడి శ్రమ అవసరం" అని స్పష్టం చేశారు. కూలీల విలువను తగ్గించేలా వ్యవహరిస్తున్నారని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల గౌరవాన్ని కాపాడాలని, కాపీ కార్మికులపై అనుచిత వ్యాఖ్యలు చేయవద్దని హెచ్చరించారు. తాపీ మేస్త్రి భవన నిర్మాణ రంగంలో పెద్దన్న పాత్ర పోషిస్తున్నాడని ఇంటి ఓనర్ కూడా చివరిదాకా పని చేయించుకుని డబ్బులు ఎగ్గొట్టిన సందర్భాలు ఉన్నాయని అయినా సెంట్రింగ్ కార్మికులకు స్లాబ్ పడంగానే వెంటనే డబ్బులు ఇచ్చి పంపించే మంచి మనసున్న వ్యక్తి తాపీ మేస్త్రి ఒక్కడే అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాకుడు సుర వెంకటయ్య గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు, ముఖ్య అతిధులు కామల్ల ఐలన్న రాష్ట్ర అధ్యక్షులు, ఉప్పు సాయికుమార్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తాటికొండ మధు కోశాధికారి, మెరుగు యాదగిరి రాష్ట్ర ఉపాధ్యక్షులు, చొక్కాపురం శ్రీరాములు మేడ్చల్ జిల్లా అధ్యక్షులు, శంషాబాద్ మండలం బండ్లమూడి భాస్కర్ ఉపాధ్యక్షులు, గుడిపూడి చెంచు నాయుడు ఉపాధ్యక్షులు, మామిడి కొండలరావు ట్రెజరర్, పల్నాటి ఏడుకొండలు, రామాంజనేయులు, టి రమేష్ పటాన్చెరువు, ఏడుకొండలు తుర్కయంజాల్, మాలాద్రి బి.యన్.రెడ్డి, ఎం కాశీ గచ్చిబౌలి, మహేష్ శంషాబాద్, రమేష్ నాయక్ తుక్కుగూడ, టి తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిడ్డ జీవితానికి బలమైన పునాది.. 'తొలి 1000 రోజులు'

**మైలర్‌దేవ్‌పల్లి సెక్టార్ పరిధిలోని దశర బస్తీలో అవగాహన కార్యక్రమం**
**గర్భధారణ నుంచి రెండేళ్ల వరకు అత్యంత కీలకం: ఐసీడీఎస్ సూపర్వైజర్ పద్మజా**







( వార్తా పత్రిక, ప్రతినిధి ?మైలర్‌దేవ్‌పల్లి, మే 29 ):పిల్లల భవిష్యత్తుకు, వారి శారీరక, మానసిక ఎదుగుదలకు మొదటి 1000 రోజులు అత్యంత కీలకమైనవని ఐసీడీఎస్ సూపర్వైజర్ పద్మజా పేర్కొన్నారు. మైలర్‌దేవ్‌పల్లి సెక్టార్ పరిధిలోని దశర బస్తీ అంగన్‌వాడీ కేంద్రంలో "మొదటి 1000 రోజులు -- బిడ్డ జీవితానికి బలమైన పునాది" అనే అంశంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రం టీచర్ సుమిత్ర ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పద్మజా ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.గర్భధారణ ప్రారంభమైనప్పటి నుండి బిడ్డకు రెండేళ్లు పూర్తయ్యే వరకు ఉన్న కాలాన్నే 'తొలి 1000 రోజులు'గా పేర్కొంటారని ఆమె వివరించారు. ఈ దశలో పిల్లలకు సరైన పోషణ, తల్లిదండ్రుల ప్రేమ, సంరక్షణ ఎంతో అవసరమని స్పష్టం చేశారు.

మెదడు అభివృద్ధి.. రోగనిరోధక శక్తి!

ఈ సందర్భంగా సూపర్వైజర్ పద్మజా మాట్లాడుతూ..తొలి 1000 రోజుల్లోనే బిడ్డ మెదడు అభివృద్ధి అత్యంత వేగంగా జరుగుతుందని తెలిపారు.ఈ సమయంలో అందించే పోషకాలు శారీరక ఎదుగుదలను బలపర్చడమే కాకుండా, రోగనిరోధక శక్తిని ఎంతగానో పెంచుతాయన్నారు.సరైన పోషకాహారం అందించడం ద్వారా పిల్లల్లో భవిష్యత్తులో వచ్చే పోషకాహార లోపాలు, ఎదుగుదల లోపాలను పూర్తిగా నివారించవచ్చని చెప్పారు.

"ఆరోగ్యవంతమైన తల్లి--ఆరోగ్యవంతమైన బిడ్డకు పునాది"
--- ఐసీడీఎస్ సూపర్వైజర్ పద్మజా

గర్భిణీలకు, బాలింతలకు కీలక సూచనలు:

మాత్రల వాడకం: గర్భిణీ స్త్రీలు నిత్యం పోషకాహారం తీసుకోవడంతో పాటు ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలను తప్పనిసరిగా వాడాలి.

వైద్య పరీక్షలు: గర్భధారణ సమయంలో క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలి.

తల్లిపాలు మాత్రమే: బిడ్డ పుట్టిన తర్వాత తొలి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి. తల్లిపాలు బిడ్డకు పూర్తి పోషణను, వ్యాధి నిరోధక శక్తిని అందిస్తాయి.

అదనపు ఆహారం: ఆరు నెలలు నిండిన తర్వాత నుండి రెండేళ్ల వరకు తల్లిపాలతో పాటు గుడ్లు, పప్పులు, కూరగాయలు, పండ్లు వంటి బలవర్ధకమైన పోషకాహారాన్ని అలవాటు చేయాలి.

అంతేకాకుండా, పిల్లలను ప్రేమతో చూసుకోవడం, ఆటల ద్వారా సరికొత్త విషయాలను నేర్పించడం వల్ల వారి మేధోశక్తి మెరుగవుతుందని, భవిష్యత్తులో చదువుల్లో రాణించే అవకాశం పెరుగుతుందని ఆమె వివరించారు. సరైన పోషణ, సంరక్షణతోనే పిల్లలకు ఆరోగ్యవంతమైన భవిష్యత్తును అందించగలమని పిలుపునిచ్చారు.

పాల్గొన్న ప్రముఖులు:

ఈ అవగాహన కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు వకులదేవి, అనిత, సభిత, కే. అనిత, మాధవి, రత్న, రాజేశ్వరి, వెంకటేశ్వరమ్మ, సుజాత, భానుప్రియ, వరలక్ష్మి తదితరులతో పాటు స్థానిక గర్భిణీలు, బాలింతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శంషాబాద్ ఎయిర్పోర్టులో రష్మీ ఠాకూర్ కు ఘన స్వాగతం

**79వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌ల తెలంగాణ హ్యాండ్లూమ్స్ బ్రాండ్ అంబాసి డర్ రష్మి ఠాకూర్**
**భారతీయ హ్యాండ్లూమ్‌కు గర్వకారణం మన తెలంగాణ వాసి రష్మి ఠాకూర్**



వార్త పత్రిక, రాజేంద్రనగర్, మే 29,తెలంగాణ హ్యాండ్లూమ్ రంగానికి గర్వకారణమైన భావోద్వేగ క్షణంగా, మిస్ ఆసియా ఇంటర్నేషనల్, తెలంగాణ హ్యాండ్లూమ్స్ బ్రాండ్ అంబాసడర్ రష్మి ఠాకూర్‌కు హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికారు.ఫ్రాన్స్‌లో జరిగిన ప్రతిష్టాత్మక 79వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రపంచ వేదికపై తొలిసారిగా పోచంపల్లి ఇకత్ హ్యాండ్లూమ్‌ను ప్రదర్శించి చరిత్ర సృష్టించిన అనంతరం ఆమె భారత్‌కు చేరుకున్నారు.ఈ ఘన స్వాగత కార్యక్రమాన్ని పోచంపల్లి హ్యాండ్లూమ్ టై అండ్ డై సిల్క్ సారీస్ మాన్యుఫాక్చరర్స్ ట్రస్ట్ పోచంపల్లి ప్రొడక్షన్ హ్యాండ్లూమ్స్ అండ్ హ్యాండిక్రాఫ్ట్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో, ట్రస్ట్ చైర్మన్, ప్రొడ్యూసర్ కంపెనీ సీఈఓ శ్రీ తడక రమేష్ నేతృత్వంలోనిర్వహించారు.తెలంగాణకు చెందిన 200 ఏళ్ల పోచంపల్లి నేయ్యాల వారసత్వాన్ని ప్రపంచ వేదికపై నిలబెట్టిన రష్మి ఠాకూర్‌ను అభినందించేందుకు సుమారు 30 మంది నేతన్నలు, కళాకారులు, హ్యాండ్లూమ్ రంగ ప్రతినిధులు శంషాబాద్ విమానాశ్రయంలోని ఇంటర్నేషనల్ అరైవల్స్ వద్ద హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో పోచంపల్లి కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు, ఎల్బీ నగర్ చేనేత సంఘం సభ్యులు, మహిళా నేతన్నలు తడక రాజిని, గుర్రం హేమలత, అంకం కవిత, గుండు జ్యోతి, ఎలగందల చందనతో పాటు మరెందరో నేత కళాకారులు పాల్గొన్నారు.కేన్స్ ఫెస్టివల్‌లో రష్మి ఠాకూర్ ధరించిన ప్రత్యేక దుస్తులు తెలంగాణ మాస్టర్ వీవర్స్ చేతులతో నేసిన అసలైన పోచంపల్లి ఇకత్‌తో రూపొందించబడ్డాయి. "పోచంపల్లి టు కేన్స్" అనే థీమ్‌తో రూపొందించిన ఈ దుస్తులు భారతదేశానికి చెందిన జియోగ్రాఫికల్ ఇండికేషన్ (GI) గుర్తింపు పొందిన హ్యాండ్లూమ్ సంప్రదాయాన్ని ప్రపంచానికి పరిచయం చేశాయి.ఈ ప్రత్యేక వస్త్రాల అందాన్ని మరింత పెంచుతూ హైదరాబాద్‌కు ప్రత్యేక గుర్తింపైన నిజాం కాలం హైదరాబాదీ ముత్యాలు అలంకరించబడ్డాయి. భారతీయ వస్త్ర సంపద, ఆభరణాల వారసత్వానికి ఇది ప్రతీకగా నిలిచింది.ఈ సందర్భంగా రష్మి ఠాకూర్ మాట్లాడుతూ, "ఈ స్వాగతం పోచంపల్లి ప్రతి నేతన్నకు చెందింది. తరతరాలుగా ఈ కళను కాపాడిన వారి కృషికి ఇది గుర్తింపు. కేన్స్ వేదికపై తెలంగాణ భారతీయ హ్యాండ్లూమ్‌ను ప్రాతినిధ్యం వహించడం నా వ్యక్తిగత విజయమే కాదు, మన నేతన్నలందరికీ గర్వకారణం" అని అన్నారు.తడక రమేష్ మాట్లాడుతూ, "పోచంపల్లి ఇకత్‌ను కేన్స్ వేదికపై ప్రపంచానికి పరిచయం చేసి రష్మి ఠాకూర్ చరిత్ర సృష్టించారు. ఇది తెలంగాణ నేతన్నలకు, భారతీయ హ్యాండ్లూమ్ రంగానికి గర్వకారణం. ఆమె ద్వారా ప్రపంచానికి పోచంపల్లి ఇకత్ అందం, నైపుణ్యం, వారసత్వం తెలిసింది" అని అన్నారు.ఈ కార్యక్రమానికి సహకరించిన భారత ప్రభుత్వం, డెవలప్‌మెంట్ కమిషనర్ ఆఫ్ హ్యాండ్లూమ్స్, తెలంగాణ ప్రభుత్వం, వీవర్స్ సర్వీస్ సెంటర్ హైదరాబాద్, అరుణ్ కుమార్, పోచంపల్లి ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్‌కు రష్మి ఠాకూర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కేన్స్ ఫెస్టివల్‌లో పోచంపల్లి ఇకత్‌కు లభించిన ఈ అంతర్జాతీయ గుర్తింపు భారతీయ హ్యాండ్లూమ్ రంగానికి ఒక చారిత్రాత్మక మైలురాయిగా భావిస్తున్నారు. దీని ద్వారా తెలంగాణ నేయ్యాల వారసత్వానికి ప్రపంచవ్యాప్తంగా మరింత గుర్తింపు లభించే అవకాశం ఉందని నేతన్నలు ఆశాభావం వ్యక్తం చేశారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు: డోర్నకల్ సీఐ చంద్రమౌళి

**- అమ్మపాలెం రైతు వేదికలో విత్తన డీలర్ల సమావేశం..**
**- బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలి: అధికారుల ఆదేశం..**



డోర్నకల్, మే 29 (వార్త పత్రిక )..వానాకాలం సీజన్ సమీపిస్తున్న తరుణంలో మండలంలోని విత్తన డీలర్లు నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని డోర్నకల్ సీఐ చంద్రమౌళి,మండల వ్యవసాయ అధికారి అనిల్ కుమార్ స్పష్టం చేశారు. శుక్రవారం స్థానిక అమ్మపాలెం రైతు వేదికలో డీలర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ చంద్రమౌళి మాట్లాడుతూ.. డీలర్లు రైతులకు విక్రయించే ప్రతి విత్తనానికి తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని చెప్పారు. ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అనంతరం వ్యవసాయ అధికారి అనిల్ కుమార్ మాట్లాడుతూ..డీలర్లు తమ లైసెన్సులు,స్టాక్ రిజిస్టర్లు,బిల్ బుక్కులను సక్రమంగా నిర్వహించాలన్నారు.యాసంగి పంట వ్యర్థాలను రైతులు తగులబెట్టకుండా అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారానే ఎరువులు కొనుగోలు చేయాలని సూచించారు.డీలర్లు కూడా నానో యూరియా వినియోగంపై రైతుల్లో చైతన్యం తీసుకురావాలని కోరారు.

# సింగిల్ విండో ( రైతు సహకార సొసైటీ ) చైర్మన్ పదవి మేడారం ప్రాంతముకే ఇవ్వాలి

**ములుగు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి ధరవాత్ దేవా నాయక్ డిమాండ్**



ములుగు జిల్లా (ప్రతినిధి)వార్త పత్రిక
తాడ్వాయి మండలం ప్రాథమిక రైతు సహకార సొసైటీ చైర్మన్ పదవి మేడారం బెల్ట్ ( ప్రాంతం ) కు ఇవ్వాలి అని టీడీపీ ములుగు నియోజకవర్గం ఇంచార్జి దారావత్ దేవా నాయక్ డిమాండ్ చేశారు ప్రపంచంలో ప్రసిద్ధి చెందిన సమ్మక్క సారలమ్మ మేడారం జాతర ఉండే మండలంలో జనాభా 97శాతం వ్యవసాయం కుటుంబాలు ఉన్నారు అని అందులో రైతులకు చదువుకున్న యూత్ కు అవకాశం ఇవ్వాలి అని మేడారం ప్రాంతంలో పంటలు ఎక్కువ పండుతున్నాయి అని వ్యవసాయం గురించి తెలియని దొంగలకు పదవులు ఇస్తే పంట రుణాలు ఇవ్వరు అని యూరియా బస్తాలు వేరే రాష్ట్రాలకు అమ్ముకొని మండలం రైతులకు అన్యాయం చేస్తారు అని తర్వాత జరిగే అసెంబ్లీ ఎన్నికలలో బుద్ధి చెప్తారు అని అన్నారు

# జలధార - జలహారతి పనులు పై సమీక్ష సమావేశం

**ఉపాధి హామీ అంబుడ్స్‌మన్ అధికారి డా.సురేంద్ర నాథ్**



తుగ్గలి మే 29( వార్తాపత్రిక):-జలధార – జలహారతి పనులను వేగవంతం చేయాలని ఉపాధి హామీ పథకం అంబుడ్స్‌మన్ అధికారి డా.సురేంద్ర నాథ్, ఎంపీడీవో విశ్వమోహన్ అన్నారు. తుగ్గలి మండల పరిషత్ కార్యాలయంలో జలధార – జలహారతి పనులు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఉపాధి హామీ పథకం అంబుడ్స్‌మన్ అధికారి డా.సురేంద్ర నాథ్, ఎంపీడీవో విశ్వమోహన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డా.సురేంద్ర నాథ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "జలధార – జలహారతి" పనులను వేగవంతం చేయాలని ఉపాధి సిబ్బందికి ఆదేశించారు.భూగర్భ జలాలను పెంపొందించడం, చెరువులకు పూర్వవైభవం తీసుకురావడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని అయన పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన పనులను కల్పించి, పనులు పై నాణ్యత పెట్టి లక్ష్యాలను చేరుకోవాలన్నారు. ఉపాధి కూలీలకు వేతనాలను అందేలా చూడాలని ఉపాధి సిబ్బందికి సూచించారు. ఈ సమావేశంలో ఏపీవో రామకృష్ణ, ఈసీ రాజశేఖర్, టెక్నికల్ అసిస్టెంట్లు రామకృష్ణ,పరిదప్ప, జయరాముడు,చంద్ర శేఖర్, అంజినయ్య, ఫీల్డ్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

# నిబద్ధతతో సేవలందించిన వంశీధర్‌కు పోలీసుల ఘన సత్కారం..

**- ప్రజల సమస్యల పరిష్కారంలో మానవత్వం చాటిన ఎస్ఐ వంశీధర్**



డోర్నకల్, మే 29( వార్త పత్రిక )మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించిన ఎస్ఐ వంశీధర్ బదిలీపై వెళ్తుండగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘన వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. సిఐ చంద్రమౌళి నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.గత రెండేళ్లుగా డోర్నకల్‌లో సేవలందించిన వంశీధర్ ప్రజలతో స్నేహపూర్వకంగా మెలుగుతూ క్రమశిక్షణతో విధులు నిర్వహించి ప్రత్యేక గుర్తింపు పొందారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు బాధితులకు తక్షణ సహాయం అందిస్తూ ప్రజల మన్ననలు పొందారు.ఈ సందర్భంగా సిఐ చంద్రమౌళి మాట్లాడుతూ వంశీధర్ అంకితభావంతో పనిచేసిన అధికారిగా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకొచ్చారని కొనియాడారు. సహచర పోలీసులు ఆయన సేవలను గుర్తుచేసుకుంటూ భావోద్వేగంగా వీడ్కోలు పలికారు.

